**Press Note** **Dt. 3rd September, 2024**

Visakhapatnam Port Authority organized a vital meeting on September 3, 2024, at Manthan Hall, Administration Office Building, focusing on enhancing Cruise Tourism and Infrastructure Development at Visakhapatnam Port. The meeting, held in collaboration with the State and District Administration, brought together major tour operators and travel companies to discuss strategies for developing the tourism circuit in and around Visakhapatnam, targeting international cruise tourists.

During the meeting, representatives from Visakhapatnam Port Authority highlighted the Government of India's vision in boosting cruise tourism and presented the state-of-the-art infrastructure facilities available at the Visakhapatnam International Cruise Terminal. The Port Authority highlighted the potential of Visakhapatnam as a key destination for International Cruise Liners, underlining the city's rich cultural heritage and scenic beauty.

Tour and travel operators shared insights into the various tourist attractions surrounding Visakhapatnam, offering valuable suggestions to enhance the overall tourist experience. The discussions aimed at creating a comprehensive and appealing tourism package for cruise tourists, which would not only promote tourism in Visakhapatnam but also contribute economically to the City of Destiny, Visakhapatnam.

The meeting concluded with a collective commitment to closely work together to transform Visakhapatnam into a prime destination for International Cruise Tourism, aligning with the broader vision of sustainable and inclusive growth in the Tourism Sector.

Sri Srinivas, Regional Director, Andhra Pradesh Tourism along with Port officials and Private Tourism Operators attended the meeting.

Sri T. Venu Gopal, Secretary, VPA, released the information to the Media and Press.



# 'Considering steps to boost cruise tourism'

04/09/2024



VPA and tourism officials at the meeting held in Visakhapatnam on Tuesday

Hans News Service Visakhapatnam

VisakhapatnamPort Authority (VPA) officials highlighted the Government of India's vision in boosting cruise tourism and state-of-the-art infrastructure facilities available at the Visakhapatnam International Cruise Terminal.

- •VPA focuses on enhancing cruise tourism and infrastructure development
- •Officials concerned share best practices to enhance tourism experienceshy

# క్రూయిజ్ పర్యాటకానికి పెద్దపీట

## విశాఖ పోర్టులో సమీక్ష



విశాలాంధ్ర బ్యూరో–విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు అథారిటీ అధ్వర్యంలో క్రూయిజ్ పర్యాటకం, మౌలిక వసతుల అభివృద్ధిపై సమీక్షా సమావేశం జరిగింది. పోర్టు పరిపాలనా భవనంలోని మంథన్ మందిరంలో మంగళవారం జరిగిన ఈ సమావేశానికి విశాఖలోని ప్రముఖ పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర, విశాఖ జిల్లా పర్యాటక అధికారుల సహకారంతో ఈ సమావేశాన్ని పోర్టు అధికారులు నిర్వహించారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం చుట్టూ అభివృద్ధి చేయవలసిన పర్యాటక ప్రదేశాలపై చర్చించినట్లు పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు తెలిపారు. భారత ప్రభుత్వ ఉద్దేశాన్ని పోర్టు అధికారులు, పర్యాటక సంస్థలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను వివరించారు. అంతర్జాతీయ క్రూయిజ్ లైనర్లు విశాఖపట్నంపై చూపుతున్న ఆసక్తిని, స్థానికంగా ఉన్న సంస్కృతీసంప్రదాయాలను ప్రతిబింబించే పర్యాటక ప్రదేశాలను వివరించారు. విశాఖ చుట్టుపక్కల ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, అక్కడ ఉన్న మౌలిక వసతులు, అలాగే అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఏర్పాటు చేయవలసిన అంశాలు వంటివాటిని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. క్రూయిజ్ పర్యాటకుల కోసం సమగ్ర ప్యాకేజీని రూపొందించే అంశాలను చర్చించారు. దీని వలన విశాఖ నగరం అభివృద్ధి చెందడంతో పాటు ఇక్కడి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విశాఖ నగరాన్ని అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. పోర్టు, స్థానిక పర్యాటక ఆపరేటర్లు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పని చేయడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని సమావేశంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఏపీ టూరిజం ప్రాంతీయ డైరెక్టర్ శ్రీనివాస్, పోర్టు అధికారులు, పర్యాటక ఆపరేటర్లు పాల్గొన్నారు.

# త్వరలోనే విశాఖ క్రూయిజ్ టూరిజం

- అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా ప్యాకేజీ
- సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబించేలా ఏర్పాటు



**విశాఖపట్నం, ప్రభన్యూస్:** అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో త్వరలోనే పర్యాటకులను ఆకర్షించే విధంగా క్రూయిజ్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు విశాఖ పోర్టు ఆథారిటీ అధికారులు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ, పోర్టు ఆథారిటీ, ఇతర టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ పోర్టు అథారిటీ అధ్వర్యంలో క్రూయిజ్ టూరిజం, మౌలిక వసతుల అభివృద్ధిపై పోర్టు పరిపలనా భవనంలోని మంగళవారం ఆయా విభాగాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి విశాఖతో పాటు, రాష్ట్ర స్థాయిలో పలు ప్రముఖ పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా పర్యాటక అధికారుల సహకారంతో ఈ సమావేశాన్ని పోర్టు అధికారులు నిర్వహించారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ లో అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను, తదితర అంశా లను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా సంస్థల ప్రతినిధులకు వివరించారు. విశాఖ చుట్టు పక్కల ఉన్న ప్రము ఖ పర్యాటక ప్రదేశాలు అక్కడ ఉన్న మౌలిక వసతులు అంత ర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఏర్పాటు చేయ వలసిన అంశాలు వంటివాటిని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు చేపట్టవలసిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. క్రూయిజ్ పర్యాటకుల కోసం సమగ్రమైన ప్యాకేజీని రూపొందించే అంశాలను చర్చించా రు. దీని వలన విశాఖ నగరం అభివృద్ధి చెందడంతో పాటు ఇక్కడి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరిం చారు. విశాఖ నగరాన్ని అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థా నంగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించినట్టు విశాఖ పోర్టు కార్యదర్శి టి.వేణు గోపాల్ తెలిపారు. పోర్టు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేయడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని పలువురు వారి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశాలంలో ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, పోర్టు అధికారులు, టూరిజం ఆపరేటర్లు పాల్గొన్నారు.

# 'CONSIDERING STEPS TO BOOST CRUISE TOURISM'

- VPA focuses on enhancing cruise tourism and infrastructure development
- Officials concerned share best practices to enhance tourism experienceshy



VPA and tourism officials at the meeting held in Visakhapatnam on Tuesday

HANS NEWS SERVICE
VISAKHAPATNAM

VISAKHAPATNAM Port Authority (VPA) officials highlighted the Government of India's vision in boosting cruise tourism and state-of-the-art infrastructure facilities available at the Visakhapatnam International Cruise Terminal.

At a meeting held on Tuesday in the city, the officials focused on enhancing cruise tourism and infrastructure development at Visakhapatnam Port.

Organised in collaboration with the state and district administration, the platform brought major tour operators and travel companies on to a stage to discuss strategies for developing the tourism circuit in and around Visakhapatnam, targeting international cruise tourists.

Outlining the potential of Visakhapatnam as a key destination for international cruise liners, the port authority laid emphasis on the city's rich cultural heritage and scenic beauty on the occasion.

Tour and travel operators shared insights into the various tourist attractions surrounding Visakhapatnam, offering valuable suggestions to enhance the overall tourist experience. The discussions aimed at creating a comprehensive and appealing tourism package for cruise tourists, which would not only promote tourism in Visakhapatnam but also contribute economically to the port city.

With a collective commitment to closely work in coordination with another to transform sakhapatnam into a pr destination for inte tional cruise tourism, platform aimed at sta in tune with the broade sion of sustainable and clusive growth of the t ism sector.

# క్రూయిజ్ పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



సమావేశంలో పోర్టు, ఇతర శాఖల అధికారులు

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టులో నిర్మించిన క్రూయిజ్ టెర్మినల్ ద్వారా వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని పోర్టు అధికారులు కోరారు. పోర్టు సమావేశ మందిరంలో వివిధ వర్గాలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. క్రూయిజ్ టెర్మినల్ ప్రత్యేకతలు వివరించి, ఇక్కడికి వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని కోరారు. పర్యాటక రంగంలో ఉన్నవారు పోర్టుతో కలిసి పనిచేస్తే విశాఖ నగరంతో పాటు పర్యాటక ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సమావేశంలో ఏపీ పర్యాటక శాఖ రీజనల్ డైరక్టర్ శ్రీనివాస ఫణి, పోర్టు అధికారులు, టూర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పోర్టు ఆథారిటీ ఆధ్వర్యంలో పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థలతో సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ పోర్టు ఆథారిటీ ఆధ్వర్యంలో క్రూయిజ్ టూరిజం, మౌలిక వసతుల అబివృద్ధిపై పోర్టు పరిపాలనా భవనంలో మంథన్ మందిరంలో మంగళవారం ఓ సమావేశాన్ని నిర్వహించారు విశాఖలోని ప్రముఖ పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.రాష్ట్ర, విశాఖ జిల్లా పర్యాటక అధికారుల సహకారంతో ఈ సమావేశాన్ని పోర్టు అధికారులు నిర్వహించారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని విశాఖ చూట్టూ అభివృద్ది చేయాల్సిన పర్యాటక ప్రదేశాలపై అధికారులు చర్చించారు. భారత్ ప్రభుత్వం ఉద్దేశాన్ని పోర్టు అధికారులు పర్యాటక సంస్థలు, సమావేశానికి హాజరైన ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను వివరించారు అంతర్జాతీయ క్రూయిజ్ లైనర్లు విశాఖపై చూపుతున్న ఆశక్తిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభింబించే టూరిజం ప్రదేశాలను వివరించారు. విశాఖ చుట్టుపక్కల ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలు అక్కడ ఉన్న మౌలిక వసతులు అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఏర్పాటు చేయవలసిన అంశాలు వంటి వాటిని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు పర్యాటకులను ఆకట్టుకునెందుకు చేపట్టవలసిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. క్రూయిజ్‌ను పర్యాటకులను ఆకట్టుకునెందుకు చేపట్టవలసిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. విశాఖ నగరాన్ని అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చదానికి తీసుకోవాల్సిన చర్యలను ప్రధానంగా చర్చించారు. పోర్టు స్థానిక పర్యాటక ఆపరేటర్లు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేయడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చుని సమావేశంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.ఈసమావేశంలో ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, పోర్టు అధికారులు టూరిజం ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పోర్టు, పర్యాటక అధికారులు, ట్రావెల్ ఏజెంట్లు

## అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యం

**వన్‌టౌన్, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా మంగళవారం విశాఖ పోర్టు అథార్టీ (వీపీఏ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పోర్టు పరిపాలన భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యాటక సంస్థల నిర్వాహకులు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులు, పర్యాటకశాఖ అధికారులు హాజరయ్యారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకొని విశాఖ చుట్టూ ఉన్న పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై చర్చించారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని పోర్టు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌లో ఉన్న ఆధునిక వసతులను వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే రీతిలో సౌకర్యాలు అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. క్రూయిజ్ పర్యాటకులకు సమగ్ర ప్యాకేజీని రూపొందించే అంశాలపై చర్చించారు. దీని వల్ల విశాఖ మరింత అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. విశాఖ నగరాన్ని అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించామని పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ మీడియాకు వివరించారు. ఏపీ పర్యాటకశాఖ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీనివాస్, పోర్టు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థలతో సమావేశం



6లో